RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

గురువారం 10 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 368 | పేజీలు : 8 | వెల : 4/-

*Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda* Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# ఆ రెండూ కుట్రలే!

- స్పీకర్‌ను, శుద్ధి పేరుతో దళితులను అవమానించటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది
- వ్యూహకర్తలు, ప్రత్యక్షంగా అమలు చేసిన వారిపై కేసులు పెడతాం: అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- విచారణ జరిపి జైలుకు పంపే ఏర్పాటు చేస్తాం
- విచారణాధికారిగా హైదరాబాద్ సిటీ పోలీసు జాయింట్ కమిషనర్
- ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా అడ్డుకునేందుకే కుట్రలు
- ఫామ్‌హౌస్ భేటీలోనే వ్యూహరచన.. కేసీఆర్ అనుచరులను ఉన్మాదులుగా మార్చి ఉసిగొల్పారు
- దళితులను అవమానించిన ఆ కుటుంబాన్ని సామాజికంగా బహిష్కరించాలన్న సీఎం
- వారిలోని అహంకార, అంటరానితన భావాన్ని యాసిడ్‌తో శుద్ధి చేయాలా? అంటూ ప్రశ్న
- ప్రభుత్వం స్పీకర్‌కు పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని స్పష్టీకరణ



**హైదరాబాద్**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను, ఆయన మాతృమూర్తిని కించపరిచి అవమానించటం, అనంతరం ఆయనకు మద్దతుగా నిరసన తెలిపిన దళితులు నడిచిన ప్రాంతాన్ని శుద్ధి చేయటాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలను కుట్రలుగానే పరిగణిస్తున్నామని చెప్పారు. ఇందుకు వ్యూహకర్తలు, ప్రత్యక్షంగా అమలు చేసిన వారిపై ఆయా సెక్షన్ల కింద క్రిమినల్ కేసులు నమోదు చేసి, విచారణ జరిపి జైలుకు పంపే ఏర్పాటు చేస్తామని అన్నారు. ముంబయిపై దాడి చేసిన కసబ్ లాంటి ఉగ్రవాదులకు కొన్ని అంశాలను నూరిపోసి ఉన్మాదులుగా మార్చి మన దేశంపైకి పంపిన తరహాలోనే, కేసీఆర్ కూడా తన అనుచరులకు ఇలాగే నూరిపోసి ఉన్మాదులుగా మార్చి ఉసిగొల్పారని ఆరోపించారు. దాంతో పేట్రేగిన నేతలు ఆ రోజు దళిత స్పీకర్‌ను కించపరచటమే లక్ష్యంగా వ్యవహరించారని మండిపడ్డారు. ఆ కార్యక్రమానికి ముందురోజు ఫామ్‌హౌస్‌లో జరిగిన భేటీలో చేసిన కుట్ర మొదలు ఆ తర్వాత వరుసగా చోటుచేసుకున్న ఘటనలపై సంపూర్ణ విచారణ చేపడతామన్నారు. హైదరా బాద్ సిటీ పోలీసు జాయింట్ కమిషనర్ విజయకుమార్‌ను - మిగతా3లో



## భారత్, రష్యా రక్షణ ఒప్పందం

- ఈ సారి ఆ మూడింటిపైనే మెయిన్ ఫోకస్?!
- ఎస్ 400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్
- ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ సుఖోయ్-57 సాంకేతిక బదిలీ
- అత్యంత శక్తివంతమైన బ్రహ్మోస్ క్షిపణి అప్‌గ్రేడేషన్
- ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించే మూడు ప్రధాన అంశాలు



## కోహెడకు రూ.637.70 కోట్లు

- ప్రపంచస్థాయి పండ్ల మార్కెట్ తొలి దశ పనులకు అనుమతి
- 178.16 ఎకరాల విస్తీర్ణంలో ఈ సమగ్ర పండ్ల మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు
- మొదటి దశలో భాగంగా ఆరు వేలం హాళ్లు, వాటికి అనుబంధంగా మీజనైన్ ఏసీ అంతస్తులు నిర్మించనున్నారు.

**హైదరాబాద్**

రాష్ట్ర రాజధానికి సమీపంలో కోహెడలో నిర్మించనున్న ప్రపంచస్థాయి సమగ్ర పండ్ల మార్కెట్ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించేలా చూడటమే లక్ష్యంగా దీన్ని నిర్మిస్తోంది. మార్కెట్ తొలి దశ పనులకు రూ.637.70 కోట్ల పరిపాలనా అనుమతిని ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా - మిగతా3లో



## విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

- సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుంది: సుప్రీంకోర్టు
- ఎన్‌సీఈఆర్‌టీపై కీలక వ్యాఖ్యలు చేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం
- విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని వెల్లడి
- అయితే వాటిని సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా వ్యక్తం చేయాలని సూచన

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీకి రూ.1,473 కోట్ల విరాళాలు

- కాంగ్రెస్ కంటే 7 రెట్లు ఎక్కువ
- ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో బీజేపీకి రూ.1,472.8 కోట్ల నిధులు
- కాంగ్రెస్ మొత్తం రూ.207.17 కోట్లు
- ఈసీకి సమర్పించిన ఖర్చుల వివరాల్లో వెల్లడి



## విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

- సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్
- రెండో కూటమి సమన్వయ సమావేశంలో నిర్ణయం
- ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందన్న తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు



### శాంతి భద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు

# బీఆర్ఎస్ ఫిర్యాదు



- నిరుద్యోగులను ఏవిధంగా మోసం చేశారో వివరించాం
- శాసనసభ్యులపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపాం
- లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు
- మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై ఫిర్యాదు చేసిన నేతలు
- శాంతిభద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు

**హైదరాబాద్**

లోక్‌భవన్‌లో గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేతలు కలిశారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తనపై, శాంతిభద్రతలు, ఇతర అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. శాసనసభ్యులపై నడిరోడ్డుపై పోలీసులు ఎలా దాడి చేశారో గవర్నర్‌కు ఆధారాలు చూపామని, ఎమ్మెల్యే సబితపై పోలీసుల దాడి, సునీత చీర లాగి దుశ్శాసన పర్వానికి తెరలేపడంపై ఆధారాలు సమర్పించామని తెలిపారు. తమపై దాడులు చేసి తమపైనే కేసులు పెట్టారని శివ్‌ప్రతాప్ శుక్లాకు వివరించామని పేర్కొన్నారు. దాడులపై కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కేసు నమోదు కాలేదని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల గురించి కూడా గవర్నర్‌కు వివరంగా తెలిపామని కేటీఆర్ తెలిపారు. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారని, కానీ ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా- మిగతా3లో

### శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల

# సస్పెన్షన్




- కేటీఆర్, హరీశ్‌రావుతో సహా 22 మందిపై యాక్షన్
- సభను అడ్డుకుంటున్న సభ్యుల సస్పెన్షన్‌కు మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు
- దీంతో సస్పన్షన్ వేటు వేస్తూ ప్రకటించిన స్పీకర్ ప్రసాద్ కుమార్
- బీఆర్ఎస్ సభ్యులను సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన స్పీకర్

**హైదరాబాద్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై శాసనసభలో సస్పెన్షన్ వేటు పడింది. దీంతో ఈ సమావేశాలకు మొత్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉండనున్నారు. శాసనసభ సజావుగా కొనసాగకుండా అడ్డుకుంటున్న బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌కు శ్రీధర్‌బాబు సిఫారసు చేయగా, స్పీకర్ అనుమతిస్తూ వేటు వేశారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, అనిల్ జాదవ్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, కోవా లక్ష్మి, - మిగతా3లో

మహాన్ న్యూస్

## కాళోజి నారాయణ రావు గారి 112 వ జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్





ఈరోజు స్వర్గస్తులు కాళోజి నారాయణరావు గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాకవి రఘువీర్ నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం రాజా కాళోజి గారి జననము, 9 సెప్టెంబర్ 1914 రోజున మరణము 13 నవంబర్ 2002 రోజున కాళోజి నారాయణరావు లేదా కాళోజీ లేదా కాలన్నగా సుపరిచితులు అతను తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొని ఆడబడతాడు అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం కవిత్వం రాసిన ప్రజా కవి హక్కుల అడిగిన ప్రజల మనిషి ఉద్యమం నడిపిన ప్రజావాది మొత్తంగా తెలంగాణ జీవిత చలన శీలి కాళోజి పుట్టుక చావులు కాకుండా బతకంతా తెలంగాణకు ఇచ్చిన మహనీయుడు వైతాళికుడు కాళోజి నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను కలం ఎత్తాడు అతను స్వాతంత్ర యోధుడు తెలంగాణ ఉద్యమకారుడు అతను 1992లో భారత దేశ రెండవ పురస్కారం పద్మ విభూషణ్ పొందాడు అతని జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా దినోత్సవం గా చేసి గౌరవించింది వరంగల్లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టింది అలాగే హనుమకొండ పట్టణంలో కాలోజీ కళాక్షేత్రం నిర్మిస్తున్నారు జననము 9 సెప్టెంబర్ 1914 కర్ణాటక రాష్ట్రంలో జన్మించినాడు మరణము 13 నవంబర్ 2002 మరణ స్థలము వరంగల్ తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ఇతర పేర్లు కాళోజి ప్రసిద్ధి ప్రజా కవి తెలుగు రచయిత ఎత్తు, 1,75, బరువు 51 కేజీలు భార్య రుక్మిణి భాయ్ పిల్లలు రవికుమార్ తండ్రి రంగారావు తల్లి రమాబాయమ్మ తెలంగాణ తెలుపొద్దు కాళోజి అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంస్కృతి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకాధార్యుసుడు అని గర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాలోజి నారాయణరావు జీవిత విశేషాలు అతను 9 సెప్టెంబర్ రోజున కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించినాడు అతని తల్లి రమాబాయమ్మ కన్నడిగుల ఆడపడుచు తండ్రి కాళోజి రంగారావు మహారాష్ట్రుడు కాలోజీ తెలుగు ఉర్దూ హిందీ మరాఠీ కన్నడ ఇంగ్లీష్ భాషల్లో రచయితగా ప్రఖ్యాతిగాంచారు రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో కాలోజీదుట నా గొడవ పేరిట సమకాలిన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా నిక్కచ్చిగా కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షర ఆయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు తెలంగాణ ప్రజల పార్టీ ఆవేదన ఆగ్రహం అతను గేయాల్లో రూపు కడతాయి బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాలేజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది ప్రాథమిక విద్య అనంతరం హైదరాబాద్ పాత బస్తిలోని షో మహల్ న్యాయ పాఠశాలలో కొంతకాలం చదివిన కాలజీ అటు తరువాత సిటీ కాలేజీలోనూ హనుమకొండలోని కాలేజీ ఉన్నత పాఠశాలలో చదువు కొనసాగించి పూర్తి చేశాడు 1939 లో హైదరాబాదులో ఉన్నత న్యాయస్థానానికి అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయ శాస్త్రంలో పట్టా పొందాడు 1930 నుంచి కాళోజి గ్రంథాలయ ఉద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నారు తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలనేది కాళోజి ఆకాంక్ష సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని 20 సంవత్సరాల వయసులో జైలు శిక్ష అనుభవించాడు నిజామాంధ్ర మహాసభ హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్తో కాళోజి అనుబంధం విడదీయరానిది 1940లో రుక్మిణి భాయితో వివాహం జరిగింది మాడపాటి హనుమంతరావు సురవరం ప్రతాపరెడ్డి జమలాపురం కేశవరావు బూరుగుల రామకృష్ణారావు పీవీ నరసింహారావు వంటి వారితో కలిసి అనేక ఉద్యమంలో పాల్గొన్నాడు విద్యార్థి దశలోనే నిజాం ప్రభుత్వ నిషేధాజ్ఞలను విల్లంగించి వరంగల్లో గణపతి ఉత్సవాలు నిర్వహించినాడు తెలంగాణలో అక్షర జ్యోతిని వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారాస్వత పరిషత్తులు స్థాపించిన ప్రముఖులు కాలోజీ ఒకడు ప్రజా కర్ర దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్తు ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాలోజి ప్రదర్శించిన చొరవ ధైర్య సాహసాలను అతను అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు వరంగల్ కోటలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడానికి ప్రయత్నించినందుకు అతనికి నగర బహిష్కరణ శిక్ష విధించారు స్వరాజ్య సమరంలో పాల్గొని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు బహిష్కరణకు గురైనప్పుడు వారిని నాగపూర్ విశ్వవిద్యాలయంలో చేర్పించి ఆదుకోవడంలో కాలోజీ పాత్ర అనన్యం 1953లో తెలంగాణ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు 1958లో ఉపాధ్యాయ నియోజకవర్గంలో నుంచి శాసనమండలికి ఎన్నికయ్యారు కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయగా భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించింది హింస తప్పు రాజ్య హింస మరి తప్పు అంటూ సామానుడే నా దేవుడు అని ప్రకటించిన కాళోజి 2002 నవంబర్ 13వ రోజున తన తూజి శాసవిడిచాడు అతని మరణ అనంతరం అతను పార్థివ శరీరాన్ని కాకతీయ మెడికల్ కళాశాలకు అందజేశారు వ్యక్తిగత జీవితం కాలోజీ జన్మించిన ఆయుధాలు నెలలకి రమాబాయమ్మ చనిపోవడంతో అన్నే అమ్మగా మారి తమ్ముడు కాలోజిని పెంచి పెద్ద చేశాడు అతని అన్న కాలోజీ రామేశ్వరరావు ఉర్దూ కవి తమ్ముడి కన్న అన్న ఆరు సంవత్సరాల పెద్ద కాళోజి పరమేశ్వరరావు షాద్ పేరుతో ఉర్దూ కవిత్వం రాశాడు తమ్ముడి హై పవర్ ఆక్టివ్ తనం వల్ల అతని ప్రతిభ వెనుకబడిపోయిన వాళ్ళిద్దరూ అన్యోన్యంగా బతికారు న్యాయ శాస్త్రం చదువు ఉండి కాళోజీ ఏనాడు రూపాయి సంపాదించక పోయిన అతనే ఇల్లు గడుపుతూ వచ్చాడు ఒక విధంగా తండ్రి తర్వాత తండ్రిలా సాక్కుంటూ వచ్చాడు 1996లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు నేను నా ఆరవ వేట మా అన్న భుజాల మీద ఎక్కినాను అతను మరణించేదాకా దిగలేదు నేను అతను భుజాల మీదికి ఎక్కడం గొప్ప కాదు 70 ఏళ్ల వరకు అతను నన్ను దించకుండా ఉండడం గొప్ప అన్నాడు రాజకీయ జీవితం అతను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా 1958 నుండి 1960 వరకు పనిచేసిన రెండు ఏళ్ళు ఏ పార్టీకి చెందిన స్వతంత్ర సభ్యుడుగా ఉన్నాడు అతను ఆంధ్ర సారస్వత పరిషత్ వ్యవస్థాపక సభ్యుడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో సభ్యుడు అతను తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడిగాను 1957 నుండి 1961 వరకు సభ్యులుగా ఉన్నాడు 1977లో సత్తుపల్లి ఖమ్మం జిల్లా నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేశాడు కానీ ఓడిపోయాడు పురస్కారాలు, 1992లో పద్మ విభూషణ్ భారత రెండవ అత్యున్నత పురస్కారం, 1972లో తామ్ర పత్ర పురస్కారం, 1968 లో జీవన గీత రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే అనువాద పురస్కారం, బూరుగుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే 1981లో సత్కారం, ప్రజా కవి బిరుదు, ఆంధ్రప్రదేశ్లో అనేక సాహితీ సంఘాలచే సన్మానాలు, రామినేని ఫౌండేషన్ అవార్డు, గాడి చర్ల ఫౌండేషన్ ఆవాడు, కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ వారు 1992లో డాక్టరేట్ ప్రధానం చేశారు, 1996 సహృదయ సాహితీ విశాఖపట్నం గురజాడ అవార్డు, 1996లో కళాసాగర్ మద్రాసు వారి విశిష్ట పురస్కారం, ఈరోజు కాళోజి నారాయణరావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరిక సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు మీ కర్నాటి

## అనాధ వృద్ధుడికి కుటుంబ సభ్యులుగా నిలిచిన వీణ ఫౌండేషన్.



**ఎం నవీన్ మహా న్యూస్ ప్రతినిధి. 9966 13 2767.** ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో రోడ్డుపైన అనాధగా జీవిస్తున్న వృద్ధుడు నాలుగు రోజుల క్రితం మృతి చెందిన విషయం స్థానికుల ద్వారా పోలీసులు దృష్టికి వచ్చింది పోలీసులు వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్వహించారు. భక్తుడికి సంబంధించిన కుటుంబ సభ్యులు బంధువులు ఎవరు లేకపోవడంతో పోలీసులు వీణ= ఫౌండేషన్ను సంప్రదించారు. అనాధలు నిరాశ్రయులైన వారికి అండగా నిలుస్తూ మానవతా దృక్పథంతో అంత్యక్రియలు నిర్వహిస్తున్న వీణ= ఫౌండేషన్ ఈ వృద్ధుడిని కూడా తమ కుటుంబ సభ్యుడిగా భావించి ఈరోజు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించింది. మనిషి చివరి ప్రయాణంలో కూడా మానవత్వమే తోడుగా నిలవాలి అనే సంకల్పానికి వీణ= ఫౌండేషన్ మరోసారి నిదర్శనంగా నిలిచింది.

## వర్షిన్ కురియన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు డాక్టర్ వర్షిన్ కొరియన్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 26 నవంబర్ 1921 మరణము 9 సెప్టెంబర్ 2012 భారతదేశ ప్రముఖ సామాజిక వ్యాపారవేత్త శ్వేత విప్లవ పితామహుడు భారతదేశం ప్రపంచ పాల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉండడంతో ప్రముఖ పాత్ర పోషించాడు ఆయన యొక్క బిలియన్ లీటర్ ఇండియా ఆపరేషన్ ఫ్లడ్ ప్రపంచంలో అతిపెద్ద వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమంగా నిలిచింది ఈ కార్యచరణ భారతదేశంలో అత్యల్ప పాల ఉత్పత్తి నుండి అధిక పాల ఉత్పత్తి గల దేశంగా ప్రపంచంలో నిలిచింది 1998లో పాల ఉత్పత్తిలో అమెరికా సంయుక్త రాష్ట్రాలను అధిగమించేటట్లు భారతదేశాన్ని నిలిపాడు 2010 నుండి 2011లో ప్రపంచవ్యాప్తంగా 17% గ్లోబల్ అవుట్ ఫుట్ ను సాధించగలిగాడు అనగా ప్రతి వ్యక్తికి 30 సంవత్సరాలలో లెక్కింపు సాధించగలిగాడు పాడి పరిశ్రమ భారతదేశం యొక్క అతిపెద్ద స్వీయ నిరంతర పరిశ్రమ అయ్యింది అతను తర్వాత దేశం వంటకాల నూనెల ఉత్పత్తిలోకి కూడా స్వయం ప్రతిపత్తి సాధించేందుకు ప్రయత్నించి పక్షికంగా విజయవంతం అయ్యాడు 26 నవంబర్ 1921 రోజున కాలికట్ మద్రాస్ ప్రెసిడెంట్ ఇండియా భారతదేశం ప్రస్తుతం కోఫ్లి కోడ్ కేరళ రాష్ట్రం మరణము 9 అక్టోబర్ 2012 వయసు 90 సంవత్సరములు మరణ స్థలం నదియాడ్ గుజరాత్ భారతదేశం ఇతర పేర్లు మిల్క్ మెయిన్ ఆఫ్ ఇండియా విద్యాలయాలు మద్రాసు విశ్వవిద్యాలయం నిషేధం స్టేట్ విశ్వవిద్యాలయం వృత్తి అమూల్ సమస్త వ్యవస్థాపకుడు ఎక్స్ చైర్మన్ రూరల్ మేనేజ్మెంట్ ఆనంద్ ప్రసిద్ధి భారత స్వేత విప్లవ పితామహుడు సంతానము నిర్మల కొరియన్ పురస్కారాలు వరల్డ్ ఫుడ్ ప్రైస్ 1989 పద్మ విభూషణ్ 1999 పద్మభూషణ్ 1966 పద్మశ్రీ 1965 రామన్ మెగాసే సే పురస్కారం 1963 వ్యక్తిగత జీవితము భారత దేశపు మొదటి రైల్వే మంత్రిగా ఆ తరువాత భారత దేశ ఆర్థిక మంత్రిగా పనిచేసిన జాన్ మథై ఇతని మేనమామ భారతీయ సామాజిక కార్యకర్త అచ్చమ్మ మాధవి ఇతని మేన అత్త కాగా విద్యావేత్త ప్రొఫెసర్ రవి జే మాధవి ఇతని కజిన్ మరణము కొరియన్ అనారోగ్యంతో 90 సంవత్సరాల వయసులో 9 సెప్టెంబర్ 2012 ఆనంద్ సమీపంలోని నడియాడ్ ఆసుపత్రిలో 57 58 మరణించాడు 59 అతని భార్య మౌళి 18 ఆనందులో సందర్శకులకు ఆదిత్యం ఇచ్చింది కొరియన్ నాస్తికుడిగా మారడానికి ముందు క్రైస్తవుడిగా పెరిగాడు, 60,61, అతను దహనం చేయబడ్డాడు, 62,63,64, ఒక కుమార్తె నిర్మల, 18, మనవడు ఉన్నారు. ఈరోజు కొరియన్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పి చూసే శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బి సి ఐ ఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరి సుపరిచితుడు మీ అభిమాన రాజకీయ నాయకుడు మీ కర్నాటి

## -రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా-

### -అభివృద్ధి పనులకు శంకుస్థాపన- మెదక్ ఎంపీ రఘునందన్ రావు-



**మహాన్ న్యూస్, మిరుదొడ్డి, సెప్టెంబరు 9:** కాసులాబాద్ గ్రామానికి ప్రధానంగా ఉన్న రహదారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్‌రావు తెలిపారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం కాసులాబాద్‌లో బుధవారం రజక సంఘం, కుర్మా సంఘం, 20 లక్షల సీసీ రోడ్డు,పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఓపెన్ జిమ్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. చిట్టాపూర్ నుంచి మోతె, కాసులాబాద్ మీదుగా మిరుదొడ్డికి వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే కాసులాబాద్--హబ్సిపూర్ రహదారిని కూడా బాగు చేయిస్తామని తెలిపారు. రహదారి పనులకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్ల అభివృద్ధికి ఒక్కో హాల్‌కు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గౌడ సంఘంతో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి, వాటిలో పేర్కొన్న అభివృద్ధి పనులను ప్రాధాన్య క్రమంలో చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాబాయ్ కొమురయ్య, ఉపసర్పంచ్ మాదుగురి రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు అమర్, మండల ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు బోయిని రాజు, గొరేషం గౌడ్, నరేష్, భాను, లక్ష్మణ్, బొప్పాపూర్ సర్పంచ్ భాను, అందే సర్పంచ్ కడారి యాదగిరి, 8వ వార్డు కౌన్సిలర్ మెరుపుల సాయిగౌడ్, బీజేపీ నాయకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ ట్రాప్ కేసు --



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ : 9-9-2026నిర్మల్ జిల్లా ప్రతినిధి** నల్లోల్లా లక్ష్మణ్. మహబూబ్‌నగర్ రేంజ్ సంగారెడ్డి జిల్లా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ( డి ఐ ఈ ఓ) రామావత్ గోవింద్ రామ్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ ), మహబూబ్‌నగర్ రేంజ్ అధికారులు ట్రాప్ చేశారు. ఫిర్యాదుదారుడి నుంచి రూ.20,000/- లంచం డిమాండ్ చేసి, స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఆయన్ను పట్టుకున్నారు.

## భూపేన్ హజారికా గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




2011 లో భూపేన్ హజారికా

స్వర్గస్తులు భూపేన్ హజారికా గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 8 సెప్టెంబర్ 1926 రోజున మరణము, 5 నవంబర్ 2011 రోజున భారతదేశానికి చెందిన నేపథ్య గాయకుడు గీత రచయిత సంగీత కారుడు గాయకుడు కవి అశ్వం సినిమా నిర్మాత అతను శు భాకాంక్షలు అతని పాడిన పాటలు ముఖ్యంగా అసోం భాషలో అతనొచ్చే రచించబడ్డాయి అతని పాటలు మానవత్వం విశ్వచనీయత సహోదత్వ భావాలు కలిగి అనేక భారతీయ భాషల్లో అనువదించబడింది ముఖ్యంగా బెంగాలీ హిందీ భాషల లోనికి అనువదించబడ్డాయి అస్సాం పశ్చిమబెంగాల్ బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాల ప్రజల మధ్య సామూహిక సామాజిక న్యాయం సానుభూతి రేపద్యాలలో అతని పాటలు ప్రాచుర్యం పొందాయి అస్సాం ఉత్తర భారత దేశంలోని సంస్కృతికి జానపద సంగీతాన్ని హిందీ సినిమాలో ప్రవేశపెట్టిన గుర్తింపు అతను పొందాడు అతనిని 75లో ఉత్తమ సంగీత దర్శకునిగా జాతీయ ఫిలిం పురస్కారం సంగీత నాటక అకాడమీ పురస్కారం 1987లో పద్మశ్రీ 977లో పద్మభూషణ పురస్కారాలు 2001 వచ్చాయి అతనికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పురస్కారం 1992 సంగీత అకాడమీ అవార్డు ఫెలోషిప్ 2008 లో కూడా లభించాయి 2012లో భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ పురస్కారం పొందాడు అతను డిసెంబర్ 1996 నుండి డిసెంబర్ 2003 వరకు సంగీత నాటక అకాడమీ చైర్మన్గా కూడా వ్యవహరించాడు, 8 సెప్టెంబర్ 1926 స్టడీయా గ్రామం అస్సాం రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారత దేశంలో జన్మించినాడు మరణము, 5 నవంబర్ 2011 వయస్సు 85 సంవత్సరములు మరణ స్థలం బొంబాయి మహారాష్ట్ర భారతదేశం వృత్తి సంగీత కారుడు గాయకుడు కవి సినిమా నిర్మాత పాటల రచయిత క్రియాశీలక సంవత్సరంలో 1939 నుండి 2011 వరకు బిట్వీన్ గజాగామిని ధమన్ సినిమా ఇంద్రమాలతి లలో గాయకుడు ఉద్యమం ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జీవిత భాగస్వామి ప్రియం వద్ద పటేల్ సంతానం తేజు భూపేన్ హజారికా జననము 1952 బంధువులు సుమిత్ర హజారికా సోదరి పురస్కారాలు, భారతరత్న 2019 పద్మ విభూషణ్ 2012 పద్మశ్రీ 1977 దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం 1992 పద్మభూషణ్ పురస్కారం 2001 సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ 2008 అస్సాం రత్న 2009 ముక్తి జోద పథక్ 2011 జీవిత విశేషాలు అతను హస్తంలోని సదియాలో నీలకంఠ శాంతిప్రియ దంపతులకు 1926 సెప్టెంబర్ 8న జన్మించినాడు అతని తండ్రి వాస్తవంగా శివసాగర్ జిల్లాలోని నాజీల పట్టణానికి చెందిన పదిమంది సహోదరులు అతను పెద్దవాడిగా అతని తల్లి యొక్క సంగీత ప్రభావానికి గురయ్యాడు అతడికి తన తల్లి సాంప్రదాయ సంగీతం సాంప్రదాయ సంగీతాన్ని అందించింది తన తండ్రి 1929లో గౌహతిలోని బారల ముక్కు ప్రాంతానికి మారినప్పుడు హజారియక తన బాల్య జీవితాన్ని ఎక్కడ గడిపాడు 1932లో అతని తండ్రి దుబ్బిరి 1935లో తేజ్పూర్ ప్రాంతాలకు మారాడు తేజ్పూర్ లో ఉన్నప్పుడు పూజారి కాకు 12 సంవత్సరాలు అక్కడ ఒక బహిరంగ సభలో తన తల్లి నేర్పించిన బోర్ గీత్ శ్రీమంత శంకర్ దేవా శ్రీ శ్రీ మాధవసేవ చే రచించబడిన సాంప్రదాయ సామి భక్తి పాటలు పాడడం ద్వారా అస్సామీ గేయ రచయిత నాటగరచయిత మొదటి సామి సినిమా నిర్మాత అయిన జ్యోతి ప్రసాద్ అగర్వాల్ విప్లవ రచయిత విశ్వప్రసాద్ రభ దృష్టిలో పడ్డాడు 1936లో హజారికా వారితో పాటు కలకత్తాకు వెళ్లి తన మొదటి పాటను అరోరా స్టూడియోలో పాడాడు తేజ్పూర్లో అస్సామీ సంస్కృతితో అతనికి గల సంబంధం అతని కళాత్మక వృత్తి కి తోడ్పడింది అతను తన 12వ ఏట అగర్వాల్ సినిమా ఇంద్రమాలతి 1939లో రెండు పాటలు పాడాడు రచయితగా అతను తన పదమూడవ ఏట మొదటి పాట అగ్ని జుగూర్ ఫిరంగితో రాశాడు విద్య జీవితం హజారికా గౌహతిలోని సోనారాం ఉన్నత పాఠశాల దుబ్బిలి ప్రభుత్వం పాఠశాలలో చదివాడు 1940లో తేజ్పూర్ ఉన్నత పాఠశాలలో మెట్రో స్టేషన్ చేశాడు కాటన్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు 1944లో బీఏ 1946లో ఎం ఏ రాజనీతి శాస్త్రం లను బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేశాడు కొద్ది కాలం పాటు గౌహతిలోని ఆల్ ఇండియా రేడియోలో పనిచేశాడు కొలంబియా విశ్వవిద్యాలయం నుండి ఉపకార వేతనం తెలుపుంది 1949లో న్యూయార్క్ కు పోయినమయ్యాడు అక్కడ 1952లో భారత దేశంలో వయోవిద్య దృశ్య శ్రావణ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే ప్రాథమిక విద్యపై సంసిద్ధత అనే అంశంపై పిహెచ్డి చేశాడు న్యూయార్కులో హజారిక పౌర హక్కుల కార్యకర్త పాల్ రూపేష్ తో స్నేహం చేశాడు తన పాట విస్తీయో పరోరే తో అతని ప్రభావితం చేర్చాడు ఈ పాట బెంగాలీ హిందీ తో పాటు అనేక భారతీయ భాషలలో అనువాదం అయింది ఆ పాట అతని ఇప్పటికీ జనాదరణ పొందుతుంది కొన్ని విదేశీయులు నుండి ప్రేరణ పొంది అనేక పాటలను భారతీయ భాషలలో కంపోజ్ చేశాడు కొలంబో విశ్వవిద్యాలయంలో అతను ప్రియం కదా పటేల్ను కలిసి 1952లో వివాహం ఆడాడు అతనికి ఏకైక కుమారుడు తేజ్ హజారికా 1952 లో జన్మించినాడు 1953లో అతను భారతదేశానికి తిరిగి వచ్చాడు జాతీయ స్థాయిలో అవార్డులు భూపన్ హరికాకు జాతీయ స్థాయిలో అవార్డు లభించాయి ఈరోజు జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరికీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

మహాన్ న్యూస్

## భారతేందు హరిచంద్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్





భారతేందు హరిచంద్ర గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 9 సెప్టెంబర్ 1850 రోజున మరణము , 6 జనవరి 1885 రోజున ఒక భారతీయ కవి రచయిత మరియు నాటక రచయిత ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయాలని లక్ష్యంతో ఆయన అనేక నాటకాలు జీవిత చరిత్రలు మరియు యాత్ర కథనాలు రచించినాడు భారతేందు హరిచంద్రను తరచుగా ఆధునిక హిందీ సాహిత్యం మరియు నాటక రంగ పితామహుడుగా పరిగణిస్తారు బ్రిటిష్ రాజు యొక్క దోపిడీ స్వభావాన్ని చిత్రీకరించిన ఆయన రచనల కారణంగా కొంతమంది ఆధునిక భారతీయ రచయితలు ఆయనను యుగ చరణంగా అభిమానిస్తారు పుట్టింది, 9 సెప్టెంబర్ 1850 రోజున బెనారస్ రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 6 జనవరి 1885 రోజున యుక్త వయసు 34 సంవత్సరములు రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారత దేశంలో మరణించినాడు వృత్తులు నవరా రచయిత కవి నాటక రచయిత రచన వృత్తి కలం పేరు రాస భాష హిందీ గుర్తించదగిన పని అందేర్ నగరి రస అనే కలం పేరుతో రచనలు చేస్తూ హరిచంద్ర భారత ప్రజల పోరాటాలను చిత్రీకరించి ఇతివృత్తాలను అన్వేషించాడు ఆయన రచనలు పేదరికం పరాధీనత బ్రిటిష్ వారి నిరంకుశ తత్వం మధ్యతరగతి ప్రజల అశాంతి మరియు సామాజిక పురోగతి అవశ్యకత వంటి సమస్యలను ప్రస్తావించాడు హరిచంద్ర ఆ కాలంలో సాంప్రదాయవాద శాందసవాధాన్ని మరియు మత నాయకుల కుతంత్రాలను వ్యతిరేకించాడు ఆయనను కొందరు ప్రభావంతమైన హిందూ సాంప్రవాదిగా అభివర్ణిస్తారు ఆయన వైష్ణవ భక్తికి ఉపయోగించి ఒక సమగ్రమైన హిందూ మతాన్ని నిర్వర్తించాడు జీవిత చరిత్ర భారతేందు హరిచంద్ర బెనారస్లో ఒక సంపన్న బనియా కుటుంబంలో జన్మించినాడు అతని తండ్రి గిర్ధార్దాస్ ఒక కవి మరియు అతను చిన్న వయసులోనే ఉన్నప్పుడు అతని తల్లిదండ్రులు ఇద్దరు మరణించినాడు అతని పూర్వీకులు బెంగాల్లో భూస్వాములుగా ఉండేవారు హరిశ్చంద్రుని జీవితంలో ఒక ముఖ్యమైన సంఘటన ఏమిటంటే 1865లో భారతేందు 15 సంవత్సరాల వయసులో తన కుటుంబంతో జగన్నాధ ఆలయానికి చేసిన ప్రయాణం దీనిని ఆచార్య రామచంద్ర శుక్ల వివరించినాడు 10 రికార్డుల ప్రకారం ఈ పర్యటనలో అతను బెంగాల్ పునరుజ్జీవనానికి ఎంతగానో ప్రభావితుడై సామాజిక చారిత్రక మరియు పురాణ నాటకాలు నవలలు హిందీలోకి అనువదించాలని నిర్ణయించుకున్నాడు ఈ నిర్ణయం మూడు సంవత్సరాల తర్వాత 1868 లో విద్యాసుందర్ యొక్క అతని హిందీ అనువాదంలో ప్రతిబింబించింది 17 సంవత్సరాల వయసులో హరిచంద్ర తన సాహిత్య ప్రతిభకు ప్రసిద్ధి చెందాడు హరిశ్చంద్ర కవి వచన సుధా హరిచంద్ర పత్రిక మరియు బాలబోదిని పత్తి గల కు సంపాదకత్వం వహించినాడు అతను గిర్ధార్దాస్ అనే కలం పేరుతో రాశాడు రచయితగా పోషకుడిగా మరియు ఆధునీకరణ కర్తగా అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1880లో కాశీ పండితులు ఒక బహిరంగ సభలో అతనికి భారతేందో భారత దేశపు చంద్రుడు అనే బిరుదును ప్రధానం చేశారు రామ్ విలాస్ శర్మ భారతేందో నాయకత్వంలో ప్రారంభమైన గొప్ప సాహిత్య చైతన్యాన్ని పునరుజ్జీవనం పొందుతున్న హిందీ సౌధం యొక్క రెండవ కథ గా పేర్కొన్నాడు మొదటిది 1857 నాటి భారత తిరుగుబాటు హరిశ్చంద్రునికి వివాహమై ఒక కుమార్తె ఉంది ఈరోజు హరిచంద్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాన నాయకుడు కర్నాటి

## తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం



తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి హాజరై కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానం, వారి కష్టాలు, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన ప్రజాకవి అని అన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తినిస్తాయని, కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కె. కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ జయంతిని నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. తెలంగాణ మాండలిక భాషకు, ప్రజల యాసకు కాళోజీ విశిష్టమైన గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. సమాజంలోని అసమానతలు, అన్యాయాలపై తన రచనల ద్వారా ప్రశ్నించిన కాళోజీ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలుగు భాషను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ శాఖ అధికారి కేషు రామ్, కలెక్టరేట్ ఏ.ఓ సునిల్, సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## విక్రమ్ బా త్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు స్వర్గస్తులు విక్రమ్ భాత్ర గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పరమవీరచక్ర గ్రహీత జననము 9 సెప్టెంబర్ 1974 రోజున మరణము,7 జూలై 1999 భారతీయ సైనిక అధికారి అతని మరణ అనంతరం భారతదేశ అత్యున్నత పురస్కారం పరమవీరచక్ర లభించింది అతను 1999లో భారతదేశం పాకిస్తాన్ దేశాల మధ్య కాశ్మీర్ లోని కార్గిల్ లో జరిగిన యుద్ధంలో దేశానికి చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది భారతదేశ చరిత్రలో క్లిష్టమైన పర్వతాలపై జరిపిన యుద్ధానికి నాయకత్వం వహించినాడు అతను కొన్నిసార్లు షేర్ షా గా పిలవబడే వాడు మారుపేరు షేర్షా జననము 9 సెప్టెంబర్ 1974 పాలంపూర్ హిమాచల్ ప్రదేశ్ భారతదేశం మరణము 7 జూలై 1999 వయస్సు యుక్త వయసు 24 సంవత్సరములు పాయింట్, 4875, కార్గిల్ జమ్మూ కాశ్మీర్ భారతదేశ రాజభక్తి రిపబ్లిక్ ఆఫ్ ఇండియా సేవలు ఇండియన్ ఆర్మీ సేవా కాలం 1996 నుండి 1999 వరకు ర్యాంకు కెప్టెన్ సర్వీసు సంఖ్య ఐసి 57556, పోరాటాలు యుద్ధాలు కార్గిల్ యుద్ధం ఆపరేషన్ విజయ్ 1999 పురస్కారాలు పరమవీరచక్ర ప్రారంభ జీవితం విక్రమ్ భద్ర హిమాచల్ ప్రదేశ్ లోని పాలంపూర్కు సమీపంలోని ముగ్గురు గ్రామంలో 1974 సెప్టెంబర్ 9న జన్మించినాడు అతని ప్రాథమిక విద్యను ఉపాధ్యాయులైన తన తల్లి వద్ద అభ్యసించాడు మాధ్యమిక విద్యను పాలంపూర్ లోని డిఏవి పబ్లిక్ స్కూల్లో ఉన్నత విద్యను పాలంపూర్ లోని సెంట్రల్ స్కూల్లోనూ అభ్యసించినాడు తర్వాత అతను పాలంపూర్ లోని సెంట్రల్ స్కూల్లో 1999 లో టెన్ ప్లస్ టు విద్యను అభ్యసించినాడు తరువాత డిఏవి కళాశాల చండీగఢ్లో బీఎస్సీ చదివాడు అక్కడ అతను రెండు జోన్లలో ఉత్తమ ఎన్సిసి క్యాడేడ్గా గుర్తింపు పడ్డాడు తరువాత అతను భారత సైనిక దళం లో 1996లో చేరాడు జస్సోర్ కంపెనీ ఆఫ్ మానేక్ష బెటాలియన్లు చేరాడు జమ్మూ కాశ్మీర్లోని సో ఫోర్ నందుగల 13 జమ్మూ కాశ్మీర్ రైఫిస్ భారత దళానికి లెఫ్టినెంట్ గా పని చేసినాడు అతను కెప్టెన్ గా పదోన్నతి పొందాడు ఈరోజు పరమవీరచక్ర గ్రహీత యువ సైనిక అధికారి విక్రమ్ భాత్ర గారి జయంతి సందర్భంగా వారికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు పిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్:9** ఈ సందర్భంగా ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ఆయన త్రపటానికి బీఆర్ఎస్ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాళోజీ నారాయణరావు తన కలం ద్వారా సమాజంలోని అసమానతలు, ప్రజల సమస్యలు, సామాజిక రుగ్మతలపై నిరంతరం పోరాడారని నాయకులు కొనియాడారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చింత సాయినాథ్, మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి, జీవీ శ్రీనివాస్, మసూద్, కసిని శ్రీకాంత్, వెంకటేష్ బీఆర్ఎస్ నాయకులు,, పార్టీ కార్యకర్తలు పాల్గొని కాళోజీకి ఘన నివాళు లర్పించారు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు మట్టి వినాయక విగ్రహం అందజేత అఖిల్



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 9** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను బీఆర్ఎస్వీ నాయకులు అఖిల్ మర్యాదపూర్వకంగా కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలని, ప్రజలు కూడా మట్టి విగ్రహాలనే వినియోగించి పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని వారు సూచించారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగంతో నీటి కాలుష్యాన్ని నివారించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అఖిల్ పేర్కొన్నారు. .ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మట్టి వినాయక విగ్రహాన్ని స్వీకరించి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో అసద్,అద్నాన్, సబీల్ తదితరులు ఉన్నారు

## కొచ్చర్లకోట రంగధామారావు గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్



ఈరోజు స్వర్గస్తులు కొచ్చర్లకోట రంగధామారావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 9 సెప్టెంబర్ 1898 రోజున మరణము 20 జూన్ 1972 రోజున మరణము భౌతిక విజ్ఞాన శాస్త్రవేత్త పరమాణు భౌతిక శాస్త్రంలో అయస్కాంత ప్రతిధ్వని రంగంలో పరిశోధనలు చేశాడు జననము 9 సెప్టెంబర్ 1898 రోజున విజయనగరం జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశంలో మరణము 20 జూన్ 1972 వయస్సు 73 సంవత్సరములు మరణ స్థలము విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశం జాతీయత భారతీయుడు రంగములు ఫిజిక్స్ స్పెక్ట్రోస్కోపీ వృత్తి సంస్థలు, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి తమిళనాడు మద్రాస్ విశ్వవిద్యాలయం ఆన్టైన్ లండన్ విశ్వవిద్యాలయం రిజ పొల్యూషన్ బెర్లిన్ స్వీడన్ చదువుకున్న సంస్థలు ఆంధ్ర విశ్వవిద్యాలయం విశాఖపట్నం డాక్టరోల్ విద్యార్థులు ప్రొఫెసర్ ఆర్కే అసుంది ప్రసిద్ధి స్పెక్ట్రోస్కోపీ న్యూక్లియర్ క్వాడ్రుపోల్ రెజొనిన్స్ ప్రారంభ సంవత్సరములు ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా సరిహద్దులోని ఒక గ్రామంలో, 2 ఫిబ్రవరి 1898 రోజున జననము తండ్రి పేరు వెంకట నర్సింగరావు విద్య 1923లో లండన్ యూనివర్సిటీ నుండి ఎంఏడిఎస్సి పట్టాను అందుకున్నాడు ఉద్యోగం 1932లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో లెక్చరర్ గా చేరాడు భౌతిక శాస్త్ర విభాగ అధిపతిగా ఆపై ప్రొఫెసర్ ఏమే రిటర్న్ గా పదోన్నతి పొందాడు గౌరవాలు వ్యత్యాసాలు అవార్డులు ప్రొఫెసర్ రంగధామారావు మెమోరియల్ లెక్చరర్ అవార్డు తోడ్పాటు పరమాణు భౌతిక శాస్త్ర రంగంలో అయస్కాంత ప్రతిధ్వని రంగంలో పరిశోధనలు చేసి 70 దాకా పరిశోధన పత్రాలను వెలువడించినాడు కొచ్చర్లకోట వెంకట నరసింహారావు స్కాలర్షిప్ జైపూర్ విక్రం దేవ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో భౌతిక శాస్త్రానికి సంబంధించిన రీడర్ స్థాయి విద్యార్థులకు రావు తన దివంగత తండ్రి సుతంతో ఈ పరిశోధన స్కాలర్షిప్ ఏర్పాటు చేశాడు ఈరోజు కొచ్చర్లకోట రంగ రామారావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ అభిమాన రాజకీయ నాయకుడు కర్నాటి

## విజయ్ నాయకత్వంలో కొత్త కూటమి

తమిళనాడులో కొత్త రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేతృత్వంలోని కొత్త కూటమి ఆవిర్భవించింది. దానికి “సెక్యులర్ సోషల్ జస్టిస్ విక్టరీ అలయన్స్” అని పేరు పెట్టారు. చెన్నైలోని పనైయూర్‌లో ఉన్న పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం జరిగిన రెండో కూటమి సమన్వయ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పేరే తమ కూటమి సిద్ధాంతాలను, అజెండాను తెలియజేస్తోందని తమిళనాడు పీసీసీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ తెలిపారు. తమిళనాడు హక్కుల కోసం పోరాడే పార్టీలన్నీ ఈ కూటమిలో ఉన్నాయని ఆయన చెప్పారు. త్వరలో జరిగే ఉపఎన్నికల్లో కూటమి ఉమ్మడిగా పోటీచేస్తుందని మాణికం ఠాగూర్ ప్రకటించారు. లౌకికవాదం, సామాజిక న్యాయం, రాష్ట్ర హక్కుల సాధనే ధ్యేయంగా బరిలోకి దిగనున్న కొత్త కూటమి త్వరలో జరిగే ఉపఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహరచన చేస్తోంది. టీవీకే వ్యవస్థాపకుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశంలో కాంగ్రెస్, విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే), మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐఎంయూఎల్) వంటి కీలక భాగస్వామ్య పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కానీ సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. అయితే న్యాయవ్యవస్థపై విమర్శలను సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా, హేతుబద్ధమైన పద్ధతిలో వ్యక్తం చేయాలని హెచ్చరించింది. విమర్శకు, మౌనానికి మధ్య తేడా లేదని పేర్కొంది. బాధ్యతాయుతమైన చర్చకు, సమాచారం లేని వాదనకు మధ్యే తేడా ఉందని అభిప్రాయపడింది. ఎన్?సీఈఆర్టీ ఎనిమిదో తరగతి పాఠ్యపుస్తకంలో ‘న్యాయవ్యవస్థలోని అవినీతి’ అనే అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుమోటోగా స్వీకరించి కేసుపై విచారణను ముగిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. “న్యాయవ్యవస్థ విమర్శలను వ్యతిరేకించదు. వ్యతిరేకించజాలదు. ఒక శక్తివంతమైన రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ పనితీరుపై నిష్పక్షపాతమైన, సమాచారంతో కూడిన, నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలి. ఆ విమర్శలు వ్యవస్థ జవాబుదారీతనానికి, స్వీయ సవరణకు దోహదపడతాయి. న్యాయవ్యవస్థపై విమర్శలు సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతమైన, హేతుబద్ధమైన యంత్రాంగంలో వినిపించాలి. అంతేగానీ సున్నితమైన మనసుల కోసం ఉద్దేశించిన పాఠశాల పాఠ్యప్రణాళికలోకి ధ్రువీకరణ లేకుండా ప్రవేశించకూడదు” అని సుప్రీంకోర్టు పేర్కొంది.

### అసలేంటి వివాదం?

ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన 8వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకంలోని ఛాప్టర్ 4 అయిన ‘ది రోల్ ఆఫ్ ది జ్యుడిషియరీ ఇన్ సొసైటీ (సమాజంలో న్యాయ వ్యవస్థ పాత్ర)’ అధ్యాయంలో న్యాయ వ్యవస్థలో అవినీతి, కేసుల పెండింగ్, మౌలిక వసతుల కొరత, న్యాయమూర్తుల కొరత వంటి అంశాలు ఉండటంతో వివాదం మొదలైంది. ఈ అధ్యాయం న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉందని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీనిపైనే సుప్రీం కోర్టు సుమోటాగా విచారణ చేపట్టి ఎన్‌సీఈఆర్టీపై మండిపడింది. అనంతరం సోషల్ సైన్స్ బుక్‌కు సంబంధించిన ముద్రణ పూర్తైన, అలాగే డిజిటల్ కాపీలన్నింటినీ వెంటనే ఉపసంహరించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంకా ఆ పుస్తకాన్ని మళ్లీ ముద్రించడం, డిజిటల్ రూపంలో ప్రచురించడం లేదా పంపిణీ చేయడంపై పూర్తి నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్‌సీఆర్టీపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టుకు ఎన్‌సీఈఆర్టీ క్షమాపణలు చెప్పింది.

### సవరించిన పాఠ్య పుస్తకం

అనంతరం ఎన్‌సీఈఆర్టీ సోషల్ సైన్స్ బుక్‌ను సవరించింది. ఈ క్రమంలో పలు మార్పులు చేసింది. ‘స్వతంత్ర న్యాయ వ్యవస్థ ఎందుకు అవసరం?’ అనే ప్రారంభ ప్రశ్నను తొలగించి ‘న్యాయబద్ధమైన, సామరస్యపూర్వకమైన సమాజం కోసం అసలు న్యాయం ఎందుకు అవసరం? అనే కోణంలో కొత్త అంశాన్ని చేర్చింది. ఇంకా ‘న్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు’ అనే విభాగాన్ని పూర్తిగా తొలగించింది. అందులో కోర్టుల్లో న్యాయమూర్తుల కొరత, క్లిష్టమైన న్యాయ ప్రక్రియ, బలహీనమైన మౌలిక వసతులే కారణమని ఉంది. ఈ అంశాన్ని పుస్తకం నుంచి తొలగించింది.

మహాన్ న్యూస్

## పార్టీలో పదవులు రాని వారు నిరాశ చెందొద్దు, పదవులు వచ్చినా రాకున్నా నేను అందరినీ గుర్తిస్తా

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి**





**సెప్టెంబర్ 9,** త్వరలోనే మండలాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తతో వన్ టు వన్ మాట్లాడతా సంగారెడ్డి నియోజకవర్గంలోని 4 మండలాలు, 2 మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశంలో జగ్గారెడ్డి సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీల నియామక సమావేశం బుధవారం సంగారెడ్డి పట్టణంలోని క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగింది. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళా, ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ కిసాన్ సెల్‌తో పాటు ఇతర ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల కమిటీలను సైతం ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పార్టీకి పదవులు వచ్చిన వారు, రాని వారు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో పదవులు రాని వారు ఎలాంటి నిరాశకు గురికావద్దని, పదవులు ఉన్నా లేకపోయినా ప్రతి కార్యకర్తను తాను గుర్తిస్తానని జగ్గారెడ్డి అన్నారు. అందరూ కలిసికట్టుగా, సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమీక్ష సమావేశాలు సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై త్వరలో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. నాలుగు మండలాలకు చెందిన గెలిచిన, ఓడిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో అధికారుల సమక్షంలో ప్రత్యేక రివ్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా రెండు మున్సిపాలిటీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, అధికారులతోనూ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 30 నుంచి నాలుగు రోజుల పాటు వరుసగా సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక్కరితో వన్‌టువన్‌గా మాట్లాడతానని చెప్పారు. ఈ సమావేశాలకు పోలీసు శాఖతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను కూడా పిలిచి ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చిస్తామని జగ్గారెడ్డి వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజలకు మరింత చేరువ కావాలని సూచించారు.

## ఈ ఎస్ ఆర్ ఆధార్ పార్టీ అధ్యాపకులు భద్రాది కొత్తగూడెం నియోజకవర్గ సమావేశం



**మహా న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్ ఈడా సుజాత తేదీ 9 / 9/26.** ఆదాబ్ పార్టీ చాంబర్ చైర్మన్ ఈడా శేషగిరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు పాల్గొని పార్టీని ముందుకు తీసుకొని వెళ్ళటానికి 119 నియోజకవర్గాల్లో వర్గాల్లో ప్రతి ఒక్కరిని నాయకుడ్ని పార్టీ కోసం పనిచేసేలా పార్టీని మరింత బలపడేలా వారు సమావేశంలో రాబోయే రోజుల్లో పార్టీ ముందంజ ఉండాలని ఆదా పార్టీ అధ్యక్షులు ఏడాశాస్త్రిరావు మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలి ప్రజలకు అన్ని విధాలుగా మన పార్టీ అండదండలతో నుంచుంటామని పార్టీకి మనము ఎప్పుడూ కూడా అండగానే ఉంటామని ఆయన ప్రతిజ్ఞ కూడా చేశారు సో అలానే కార్యకర్తలు కూడా వారిచ్చిన హామీలకు కట్టుబడి పార్టీలు పార్టీకి పగ్గాలు పట్టి ఆదా పార్టీని 119 నియోజకవర్గాల్లో ముందుకు తీసుకొని వెళ్ళటానికి మేము సైతం ఉన్నామని అధిష్టానానికి వాగ్దానం చేయడం జరిగింది . ఈరోజు భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో కార్యకర్తలు అందరూ కూడా అధిష్టానం ఇచ్చిన మాట కట్టుబడి వారిచ్చిన హామీలను వారికి సంతోషంగా అనిపించి హర్షం వ్యక్తం కూడా చేయడం జరిగింది. ఈ సమావేశాలు 119 నియోజకవర్గాల్లో కూడా యావత్ మన తెలంగాణ రాష్ట్రము సెంట్రల్ నుంచి డెవలప్ చేయాలని చెప్పి ప్రతి ఒక్కరు కూడా కట్టుబడి ఉండాలని చెప్పి అధిష్టానం మాటతో వారందరూ కూడా ఏకీభవించి ముందుకు నడుస్తానని మాట ఇవ్వడం జరిగింది ఈ రోజు సమావేశం భద్రాద్రి కొత్తగూడెంలో మరి పార్టీ అధ్యక్షులు మరి కొందరు పార్టీ సీనియర్ నాయకులు పెద్దలు, కార్యకర్తలు అందరూ కూడా ఈ పార్టీ సమావేశానికి పాల్గొనడం జరిగింది. ప్రతి నియోజకవర్గం లో ప్రతిఒక్కరు పార్టీని ముందుకు తీసుకువెళ్ళటానికి అధిష్టననికి ఆమీ ఇచ్చారు. ఆమీలకు కట్టుబడియుంటాము అన్నారు.

## జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా కొదురుపాక పవన్



**తిర్యాణి సెప్టెంబర్ 9 మహాన్ న్యూస్** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన జిల్లా ఉపసర్పంచుల ఫోరం కార్యవర్గ సమావేశంలో తిర్యాణి మండలం నాయకపుగూడ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ కొదురుపాక పవన్‌ను జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు బొట్ల కార్తిక్ ముఖ్యఅతిథిగా హాజరైన ఈ సమావేశానికి జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు దీపక్ ముండే అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొదురుపాక పవన్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ఉపసర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ జిల్లాలోని ఉపసర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు ఉపసర్పంచుల సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పదవికి తగిన విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఉప సర్పంచులు మరియు తిర్యానీ మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు చేని కుమార్ ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి కెఎల్ఆర్ కి వినతిపత్రం ఇచ్చిన పెరెంట్స్ కమిటీ సభ్యులు



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం సెప్టెంబర్ 09** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని వనస్థలిపురంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, వసతి గృహంలో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేరెంట్ కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినులకు అవసరమైన కనీస మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని పేరెంట్స్ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే , మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చి తుక్కుగూడ లోని క్యాంపు కార్యాలయంలో విన్నతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కోంటున్న సమస్యలను వివరించారు. అప్పటికప్పుడు విద్యాశాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కారించాలని ఆదేశించారు. పేరెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న వసతి గృహ భవనం విద్యార్థినులకు అనుకూలంగా లేకపోవడంతో, దానిని తక్షణమే మార్చి విశాలమైన, సురక్షితమైన భవనాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా బెంచీలు, ఇతర ఫర్నిచర్ అందుబాటులో లేవని తెలిపారు.వసతి గృహంలో విద్యార్థినులకు సరిపడా పడకలు, బెడ్‌కాట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో తగినంత లైట్లు, ఫ్యాన్లు లేకపోవడంతో దోమల సమస్య తీవ్రంగా ఉందన్నారు. దీంతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే పాఠశాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ లేకపోవడం వల్ల పరిపాలనా సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పాఠశాలకు ప్రిన్సిపాల్‌తో పాటు అవసరమైన బోధనేతర సిబ్బంది, కేర్‌టేకర్, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని కోరారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని పేరెంట్ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. సురక్షితమైన వసతి గృహ భవనం, తాగునీరు, బెంచీలు, పడకలు, ఫ్యాన్లు, లైట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎం ఎల్ సి తాత మధుసూదన్, నవీన్ రెడ్డి( బి ఆర్ ఎస్ పార్టీ) ల సభ్యత్వం రద్దు చేయాలి.

-- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 9 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడాన్ని నిరసిస్తూ మేడ్చల్- మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వజ్రష్ యాదవ్ ఆధ్వర్యంలో తూముకుంటలో నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వాక్యాలు చేయడం శాసనసభ గౌరవాన్ని కించపరచడం మేనని అన్నారు ఒక దళిత వర్గానికి చెందిన వ్యక్తి శాసనసభాపతి పదవిలో ఉండటాన్ని అవమానించే విధంగా మాట్లాడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని పేర్కొన్నారు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ నవీన్ రెడ్డిల వాక్యాలు ప్రజాస్వామ్య విలువలను శాసనసభ గౌరవము ఇవ్వాలి విరుద్ధంగా ఉన్నాయని శ్రీశైలం గౌడ్ గారు విమర్శించారు ఇలాంటి అనుభవ వాక్యాలు చేసిన ఎంఎల్ సి ల సభ్యత్వాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఒక దళిత వర్గానికి చెందిన సభాపతిని కించపరిచే ధోరణి బి ఆర్ ఎస్ పార్టీ దొరల అహంకారానికి నిదర్శనము అని ఆయన ఆరోపించారు శాసనసభ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికకు గౌరవం కాపాడవలసిన బాధ్యత ప్రతి ప్రజా ప్రతినిధి పై ఉందని వ్యక్తిగత రాజకీయ విమర్శలు హద్దులు దాటి రాజ్యాంగ పదవులను అవమానించే స్థాయికి చేరకూడదని శ్రీశైలం గౌడ్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ అజయ్ యాదవ్ తదితరులు దళిత సంఖ్యల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్రపటంలో కూన శ్రీశైలం గౌడ్ స్వర్గస్తురాలైన శ్రీమతి సులోచన.



**మహాన్ న్యూస్ సెప్టెంబర్ 9 విలేకరి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్ గారి మాతృమూర్తి శ్రీమతి సులోచన గారు ఈరోజు స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ గారు బాచుపల్లి లోని వారి నివాసానికి చేరుకొని సులోచన గారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తది అనంతరం హనుమంత రెడ్డి గారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు సులోచన గారి మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

## చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ జననము 26 సెప్టెంబర్ 1895 రోజున మరణము 10 సెప్టెంబర్ 1985 చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారుని వీరవరిత తొలి పోరాటానికి నాంది పలికిన వీరమాత సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుంది వీరనారి ఐలమ్మ స్మారక భవనం పాలకుర్తి జనగామ జిల్లా వ్యక్తిగత వివరాలు జననము 26 సెప్టెంబర్ 1895 రోజున సద్దుల బతుకమ్మ పండుగ రోజు కృష్ణాపురం గ్రామం రాయపర్తి మండలం వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో జన్మించినారు మరణము 10 సెప్టెంబర్ 1985 రోజున 90 సంవత్సరముల వయసులో పాలకుర్తి వరంగల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలో మరణించినారు రాజకీయ పార్టీ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సంతానం కుమారులు ఐదుగురు కుమార్తె ఒక్కరు మతం హిందూ జననం వివాహం పిల్లలు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కృష్ణాపురం గ్రామంలో 1895 సెప్టెంబర్ 26న ఓరుగంటి మల్లమ్మ సాయిల్ కు నాలుగో సంతానముగా చాకలి ఐలమ్మ జన్మించింది వీరిది వెనుకబడిన కుటుంబం చాకలి కులవృత్తి వారికి జీవన ఆధారం పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది వీరికి ఐదుగురు కుమారులు సోమయ్య లచ్చయ్య మూర్తి లింగయ్య లక్ష్మీ నరసయ్య ఉప్పలయ్య కుమార్తె సోమనసమ్మ ఉన్నారు 1940 నుండి 1944 మధ్యకాలంలో విష్ణువు దేశ్ముఖ రజాకర్ల ఆరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ వీర తెలంగాణ రైతాంగ ఉద్యమం అగ్రకులాల స్త్రీలు దొరసానులు తమను కూడా దొర అని ఉత్పత్తి కులాల బీసీ కులాల చేత పిలిపించుకొని సంస్కృతికి చమర గీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారు దొర అని పిలువకపోతే ఉన్నత కులాలతో పాటు వారి అనుంగు గుంపుగత్తెలతో కూడా ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడత రూపాలలో బయటకు వచ్చింది వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విలుచుకుపడేవి తమను దొర అని పిలవని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను దగ్గర ఉండి హగాయిత్యం చేయించేవారు ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడ బాగినీల రగిలిన తెలంగాణ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ మల్లంపల్లి మక్కితేదార్ ఉత్తమ రాజు కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది కొండలరావు తల్లి జయప్రద దేవి ఆయిల్ అమ్మకు భూమి చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది ఆ భూమిలో నాలుగు ఎకరాలు సాగు చేశారు పాలకుర్తి పోలీస్ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది జీడి సోమ నరసయ్య నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఏర్పడింది ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు పాలకుర్తి పోలీస్ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది పాలకుర్తి పట్వారి పప్పులు ఉడకక ఐలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని ముసునూరు దేశ్ముఖ రాపాక రామచంద్ర రెడ్డికి ఫిర్యాదు చేశాడు కేసులో అగ్ర నాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని ఇరికించారు అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశముకు వ్యతిరేకంగా వచ్చింది ఆయిల్ అమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్ముఖ పోలీస్ పటేల్ పిలిపించుకొని ఐలమ్మ కౌలుకు తీసుకున్న ఉత్తమ రాజు జయప్రద దేవి భూమిని తన పేరును రాయించుకున్నాడు భూమి తనదని పండించిన ధాన్యం దానిదేనని పంటలు కోసుకు రమ్మని వంద మందిని దేశ్ముఖ పంపారు ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వారిని కోసి వరికట్టం కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్ర రెడ్డి షకీలాలు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోశారు కొండా లక్ష్మణ్ బాపూజీ సహకారంతో ఆయిలమ్మకు అనుకూలంగా తీర్పు వచ్చింది రజాకర్ల ఉపసేనాధిపతి అయిన దేశముఖ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు ఐలమ్మ ఇంటిని కూడా తగులు పెట్టారు ధనాన్ని ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు ఐలమ్మ కూతురు సోమ నరసింహ పై అత్యాచారానికి పాల్పడ్డారు ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి కమ్యూనిస్టు నాయకత్వం ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏ విధంగా నష్టపెడతా డు అని తనలో తాను ప్రశ్నించుకున్నది మీ దొరోడు ఏం చేస్తాడురా అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేత బోని గూండాలను తరిమికొట్టింది కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది ఐలమ్మ కు పోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు ఆయిలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు 4000 మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది మరణం ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10 1985 రోజున అనారోగ్యంతో మరణించింది పాలకుర్తిలో ఐలమ్మ స్మరక స్తూపం స్మారక భవనాన్ని సిపిఎం పార్టీ వారు ప్రజల విరాళాలతో నిర్మించినారు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో 2015 సెప్టెంబర్ 10న పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని సిపిఎం సభ్యురాలు బృందాకా ఆవిష్కరించినారు ఈరోజు చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరి సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551